క్లుప్తంగా

చలివేంద్రం ప్రారంభం


దామోదర్‌ను సన్మానిస్తున్న మజహర్

టేక్మాల్(మెదక్): మండల కేంద్రం టేక్మాల్ బస్టాండ్ ప్రాంగణంలో ఫొటోఫన్ స్టూడియో నిర్వాహకులు, మండల కో–ఆప్షన్ సభ్యుడు మజహర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ శుక్రవారం ప్రారంభించారు. ముందుగా స్థానిక దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా, ఆయనను నిర్వాహకులు గజ మాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మరమేశ్, నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, సత్యనారాయణ, పాపయ్య, లక్ష్మణ్, వెంకట్రాంరెడ్డి, సంగమేశ్వర్‌గౌడ్, సాగర్, కిషోర్, అనిల్, భరత్, పెంటయ్య, అబ్రహం, మల్లేశం, రవీందర్, ప్రతాప్ రెడ్డి, సెవ్యానాయక్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

యూరియా లేక ఇబ్బందులు

నర్సాపూర్: నర్సాపూర్‌లో యూరియా ఎరువు లభించనందున రైతులు ఇబ్బందులు పడుతున్నారు. నర్సాపూర్‌లోని ఫర్టిలైజర్ దుకాణాలతో పాటు ప్రాథమిక సహకార సంఘం తదితర సంస్థల్లో యూరియా అందుబాటులో లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఇతర ప్రాంతాలకు వెళ్లి యూరియా కొనుగోలు చేసి తెచ్చుకోవాల్సి వస్తుందని, తప్పనిసరిగా యూరియా అందుబాటులోకి తేవాలని రైతులు కోరుతున్నారు.

ఈ కేవైసీ తప్పనిసరి

నిజాంపేట(మెదక్): మండల కేంద్రం నిజాంపేటలోని రైతు వేదికలో 13 విడత నగదుకు ఈ కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలని వ్యవసాయ సహాయ సంచాలకురాలు వసంత సుగుణ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం పలు రైతుల పంట పొలాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈఓ కావేరి, తదితర రైతులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి నిధులు మంజూరు

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని రత్నపూర్ పాఠశాల అభివృద్ధికి రెండు లక్షల యాభై వేల జెడ్పీ నిధులు మంజూరు చేశారని జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా అన్నారు. శుక్రవారం పాఠశాలను సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. పాఠశాలలో నెలకొన్న వివిధ సమస్యల గురించి ఉపాధ్యాయులు జెడ్పీటీసీ దృష్టికి తీసుకెళ్లగా వాటి పరిష్కారానికి నిధులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీని సర్పంచ్ సాలమ్మ, ఎంపీటీసీ వాణి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, బీఆర్ఎస్ నాయకులు రాంమోహన్‌రెడ్డి, యదగిరి, ఉప సర్పంచ్ శోభ, పాఠశాల చైర్మన్ మధు, తదితరులు సన్మానించారు.

ఉపాధిహామీ పనులు ప్రారంభం


పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ కృష్ణవేణి

నిజాంపేట్(మెదక్): మండలంలోని కల్వకుంటలో జాతీయ ఉపాధిహామీ పనులను సర్పంచ్ కృష్ణవేణి శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ చైర్మన్ మధుసూధన్‌రెడ్డి, కార్యదర్శి కవిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

‘జ్యోతిపై సస్పెన్షన్ ఎత్తి వేయాలి’


మాట్లాడుతున్న లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు

నర్సాపూర్: నర్సాపూర్ ఎంపీపీ అధ్యక్షురాలు జ్యోతిపై సస్పెన్షన్ ఎత్తి వేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకాశ్‌రాథోడ్ డిమాండ్ చేశారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ఎంపీపీ అధ్యక్షురాలుగా కొనసాగుతున్న జ్యోతిపై సస్పెన్షన్ వేటు ఎత్తి వేయాలన్న డిమాండ్‌తో ఆమె శనివారం నర్సాపూర్‌లోని చౌరస్తాలో నిరహార దీక్ష చేయనున్నారని ఆయన చెప్పారు. ఆయన వెంట సంఘం నాయకులు సురేశ్, రవి తదితరులు ఉన్నారు.

‘కష్టపడి చదివితే ఉన్నతంగా ఎదుగుతారు’

చేగుంట(తూప్రాన్): కష్టపడి చదివితే ఉన్నతంగా ఎదుగుతారని ఎంపీపీ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని రెడ్డిపల్లి కస్తూర్బా పాఠశాలలో పదోతరగతి ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈఓ జ్యోతి, కస్తూర్బా పాఠశాల ఎస్‌ఓ కళ్యాణి, హెచ్ఎం దేవయ్య పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు

రామాయంపేట మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్


రామాయంపేట(మెదక్): కమిషనర్ ఉమాదేవిని సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్

రామాయంపేట(మెదక్): మహిళలు అన్ని రంగాల్లో పురుషులకు ధీటుగా రాణిస్తున్నారని పట్టణ మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్ అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం కార్యాలయంలో మున్సిపల్ మహిళా కౌన్సిలర్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మనం మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని, వారు బాగుంటేనే మనం బాగుంటామని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ఉమాదేవి మాట్లాడుతూ.. నేటి పరిస్థితుల్లో మహిళలు, పురుషులకు ధీటుగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు. కుటుంబ బాధ్యతలు, పోషన విషయమై మహిళలు చక్కగా రాణిస్తున్నారని, సాధారణంగా మహిళలకు ఓర్పు ఎక్కువగా ఉంటుందన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాత రాజకీయంలో బాగా రాణిస్తున్నారని తెలిపారు. చట్టసభల్లో సైతం మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న మహిళా కౌన్సిలర్లు చింతల రాధాభవానీ, దేవుని జయ, అకౌంటెంట్ రేణుక, మెప్మా అధికారిణి సునీతను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ బాదె చంద్రం, కౌన్సిలర్లు గజవాడ రాజు, దేమె యాదగిరి, చిలుక గంగాధర్, ఇతర నాయకులు చింతల యాదగిరి, మల్యాల కిషన్, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): సమాజంలో ఆడ, మగ సమానమని, ముఖ్యంగా మహిళల స్థితిగతులు బాగుపడితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న మహిళా ఉపాధ్యాయులను మండల కేంద్రం చిలప్‌చెడ్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో చౌటకూరి గోవర్ధన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి బ్రదర్స్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీపీ వినోదరెడ్డి, ఎంపీడీఓ శశిప్రభ, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు లక్ష్మీరెడ్డిలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. మండలంలో మహిళా ఉపాధ్యాయులు చేస్తున్న సేవలు హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెచ్ఎం విఠల్, ఎస్ఎంసీ చైర్మన్ యాదగిరి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.


మనోహరాబాద్(తూప్రాన్): ముప్పిరెడ్డిపల్లిలో ..


చిలప్‌చెడ్(నర్సాపూర్): ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

మనోహరాబాద్(తూప్రాన్): పలు రంగాలకు చెందిన మహిళలను సర్పంచ్ ప్రభావతి శుక్రవారం సన్మానించారు. మండలంలోని ముప్పిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాల వద్ద మహిళా ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆశవర్కర్లు, మహిళా సంఘం సభ్యులను తదితరులను సర్పంచ్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ప్రమోదిని, తదితరులున్నారు.

విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి

నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

కౌడిపల్లి(నర్సాపూర్): కౌడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ. 50 లక్షలు మంజూరు చేయిస్తానని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన పాఠశాల వార్షికోత్సవం, పదవ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా మదన్‌రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో శివ్వంపేట ఎంపీపీ హరికృష్ణ, హెచ్ఎం లలితాదేవి, ఎస్ఎంసీ చైర్మన్ జగన్, జిల్లా కోఆప్షన్ సభ్యుడు మన్సూర్ అలీ, నాయకుడు కాంతారావు, రాజు, విశ్రాంత ఉపాధ్యాయుడు పుండరీకం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేకు నివాళి


పెద్దశంకరంపేట(మెదక్): పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

పెద్దశంకరంపేట(మెదక్): పెద్దశంకరంపేటలోని అంబేడ్కర్ కాలనీలో భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 126వ వర్ధంతి దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాందేడ్ దుర్గయ్య, నాందేడ్ లక్ష్మయ్య, హరిజన్ లక్ష్మయ్య, అరుణ్ కుమార్, నాగరాజు, బాలరాజు, సురేశ్, శ్రావణ్ కుమార్, బాలయ్య, వినేష్, తదితరులు పాల్గొన్నారు.

తూప్రాన్: పట్టణంలోని జెడ్పీహెచ్‌సీలో పాఠశాలలో సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మెదక్ జిల్లా బీసీ సంఘం ఉపాధ్యక్షుడు చిన్నలింగ్, మల్లికార్జున్‌గౌడ్, హెచ్ఎం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలోని కస్తూర్బ పాఠశాలలో సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గీతా, మాజీ డీసీఎంఎస్ డైరెక్టర్ గోపాల్‌రెడ్డి, జై భీమ్ సంఘం జిల్లా అధ్యక్షుడు మురళిమాదిగ, బీఆర్ఎస్ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు దుర్గపతి పాల్గొన్నారు.

నల్లపోచమ్మ జాతర ప్రారంభం


అమ్మవారి పసుపు బొట్టును ఊరేగిస్తున్న దృశ్యం

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తునికి నల్లపోచమ్మ ఉత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గోపాల్‌రెడ్డి, ఈఓ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో నుంచి పసుపు బొట్టును ఊరేగించారు. ఆలయ అర్చకులు శివప్ప, రాజేష్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సాయిలు, ఉప సర్పంచ్ మాణిక్యరెడ్డి, మాజీ సర్పంచ్ సాయగౌడ్, ఆలయ ధర్మకర్తలు శ్రీనివాస్, దొంతుల దుర్గయ్య, ధనలక్ష్మి, శేఖర్, అంజాగౌడ్, స్వామి, రవిసాగర్, సంతోష్, లింగమయ్య, వెంకటస్వామి, గోపాల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పైప్‌లైన్ లీకేజీకి మరమ్మతులు చేయాలి


రోడ్డుపై పారుతున్న నీరు

నర్సాపూర్: భగీరథ పైప్‌లైన్ లీకేజీకి మరమ్మతులు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు. పట్టణంలోని 11 వ వార్డులోని సీఎస్ఐ చర్చి వెనక భాగాన పైప్‌లైన్ పాడవడంతో భగీరథ నీరు లీకై వృథాగా పోతున్నాయి. నీటి సరఫరా అవుతున్నంత సేపు పైపుల నుంచి నీరు బయటకు వచ్చి రోడ్డుపై నుంచి సుమారు రెండు నెలల నుంచి కారుతున్నాయని కాలనీవాసులు వాపోయారు. కాగా ఈ విషయాన్ని అధికారులు, నాయకులకు చెప్పినా చర్యలు తీసుకోలేదని విచారం వ్యక్తం చేస్తున్నారు. ఈవిషయమై మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ దృష్టికి తీసుకెళ్లగా, నీరు లీకవుతున్న విషయం తన దృష్టికి రాలేదని చెప్పారు. త్వరలోనే తమ సిబ్బందిని పంపి పైప్‌లైన్‌కు మరమ్మతులు చేయిస్తానని చెప్పారు.

‘మీ ఆదరాభిమానాలు మరిచిపోం’


శిక్షణ అధికారులను సన్మానిస్తున్న ఎంపీపీ

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని ఎదుల్లాపూర్ గ్రామస్తులు మాపై చూపిన ఆదరభిమానాలు మరిచిపోలేమని శిక్షణ ఐఏఎస్, ఐఈఎస్ అధికారులు అంకిత్‌కుమార్, యశ్వంత్‌కుమార్, జ్యోతి నగర్, రాహుల్‌కుమార్‌గుప్తా, దివ్య తల్వార్ అన్నారు. శిక్షణలో భాగంగా ఐదు రోజుల పాటు గ్రామంలో నివాసం ఉండి క్షేత్ర స్థాయిలో ప్రజల సమస్యలు, ప్రభుత్వ పథకాలు తదితర అంశాలను తెలుసుకునేందుకు గ్రామస్తుల అందించిన సహకారం మరచిపోలేమన్నారు. ఎంపీపీ హరికృష్ణ, సర్పంచ్ కీర్తనహన్మంత్‌రావు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయడంపై కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శిక్షణ అధికారులను ఎంపీపీ హరికృష్ణ సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌చారి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ దశరథ్, ఉప సర్పంచ్ పాందురంగం, కార్యదర్శులు ఆలీ, రఘువేంద్రభట్టాచార్య, చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ సునందరెడ్డి, గ్రామస్తులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళలకు చెక్కు అందజేత


చెక్కు అందిస్తున్న మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్

రామాయంపేట(మెదక్): మున్సిపాలిటీ పరిధిలో డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాల కింద రూ. 12 లక్షల చెక్కును శుక్రవారం మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్ మహిళా రిసోర్స్ పర్సన్లకు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఉమాదేవి, సహకార సంఘం చైర్మన్ చంద్రం, కౌన్సిలర్లు నాగరాజు, యాదగిరి, గంగాధర్, సుందర్‌సింగ్, రాధాభవానీ, సౌభాగ్య, కవిత, డ్వాక్రా గ్రుపు సభ్యులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **మురుగు కాల్వ నిర్మించాలి**

నర్సాపూర్: మున్సిపాలిటీలోని 9వ వార్డులోని కొత్త కాలనీ గుండా ఉన్న నాలా ఆక్రమణల నుంచి కాపాడి మురుగు కాల్వ నిర్మించాలని కాలనీవాసులు కోరారు. ఈమేరకు కాలనీవాసులు బాల్‌రెడ్డి, ప్రసన్నకుమార్, భిక్షపతి, సంజీవ తదితరులు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ లేనందున కార్యాలయ ఉద్యోగి నగేష్‌కు వినతిపత్రం అందజేశారు.

◆ **సీసీ రోడ్డు పనులు ప్రారంభం**

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని ఖాజాపూర్‌తండాలో రూ.10 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను సర్పంచ్ జంకుభాయిశుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ప్రవంతి, ఉపసర్పంచ్ విజయ, మాజీ ఎంపీటీసీ లాల్యానాయక్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

◆ **పేదోడి కల నెరవేర్చబోతున్న ప్రభుత్వం**

రామాయంపేట(మెదక్): గృహలక్ష్మి పథకం కింద సొంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణానికి రూ. మూడు లక్షలు కేటాయించడం ద్వారా ప్రభుత్వం పేదవాడి కల నెరవేర్చబోతుందని బీఆర్ఎస్ మూడు మండలాల అధ్యక్షులు పేర్కొన్నారు. నార్సింగి, చేగుంట, దౌల్తాబాద్ మండలాల పార్టీ అధ్యక్షులు కుమ్మరి బాబు, వెంగల్‌రావు, రణం శ్రీనివాస్ శుక్రవారం నార్సింగిలో విలేకరులతో మాట్లాడారు. ప్రతీ నియోజకవర్గానికి మూడు వేల ఇళ్ల చొప్పున మంజూరు చేస్తున్నట్లు సీఎం ప్రకటించడం సంతోషకరమని వారు పేర్కొన్నారు.

◆ **భక్తి మార్గంతోనే ప్రశాంతత**

తూప్రాన్: భక్తి మార్గంతోనే ప్రశాంతత లభిస్తుందని ఆర్డీఓ శ్యాంప్రకాశ్ అన్నారు. శుక్రవారం పట్టణ సమీపంలోని పురాతర కూర్మ నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కూర్మ నరసింహస్వామి దేవాలయ 40వ వార్షికోత్సవాలు ఈనెల 10 నుంచి 12 ఆదివారం వరకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కృష్ణ, శ్రీ చూర్ణం విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, అంజయ్య, మహేశ్, మధుసూదన్, లక్ష్మణ్, పురోహితులు వెంకటకృష్ణ, యాదగిరి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

◆ **ఏవీఎన్ రెడ్డిని గెలిపించాలి**

వెల్దుర్తి(తూప్రాన్): తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏవీఎన్ రెడ్డిని గెలిపించాలని మాసాయిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తపస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. తపస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏవీఎన్ రెడ్డిని గెలిపించాలని రాష్ట్ర కార్యదర్శి భాస్కర్ కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రామారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు చక్రవర్తి, మండల అధ్యక్షుడు రంగారెడ్డి, నర్సింగరావు, సమిత తదితరులు పాల్గొన్నారు.

◆ **అనుమతి లేని వాటర్ ప్లాంట్లపై చర్యలు తీసుకోండి**

మెదక్ కలెక్టరేట్: నియోజకవర్గంలో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న వాటర్‌ప్లాంట్లపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకుడు బాల్‌రాజ్ డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ రమేశ్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు బాల్‌రాజ్, ప్రభాకర్, ప్రవీణ్, సైదులు మాట్లాడుతూ.. కలెక్టర్ స్పందించి తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు.

12 నుంచి టేక్మాల్‌లో గ్రామ దేవతల జాతర

టేక్మాల్(మెదక్): మండల కేంద్రం టేక్మాల్‌లోని గ్రామ దేవతలు దుర్గమ్మ, పోచమ్మ జాతర ఈనెల 12 నుంచి 16న వరకు నిర్వహించనున్నట్లు సర్పంచ్ నాయికోటి సుప్రజాభాస్కర్ శుక్రవారం తెలిపారు. ఈనెల 12న బోనాలు, 13న బండ్ల ఊరేగింపు, 14న బండిశిడి, 15న కుస్తీ పోటీలు, 16న పాచి బండ్ల ఊరేగింపు కార్యక్రమాలు ఉంటాయన్నారు. జాతరలో భాగంగా రాత్రి వేళలో శ్రీ ఎల్లమ్మ దేవి వీధినాటకం ఉంటుందన్నారు. ఉత్సవాలకు దేవాలయాన్ని రంగులతో, విద్యుత్ దీపాలతో అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేశామని తెలిపారు. ఉత్సవాల్లో గ్రామ ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొని విజయవంతం చేయాలని సర్పంచ్ కోరారు.

బాలల హక్కుల పరిరక్షణ పుస్తకావిష్కరణ


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ చందన

పాపన్నపేట(మెదక్): నేటి బాలలే రేపటి నవ సమాజ నిర్మాతలని ఎంపీపీ చందన ప్రశాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పాపన్నపేట మండల పరిషత్ కార్యాలయంలో మండల బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసి పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాలల హక్కుల పరిరక్షణ కోసం అందరు కృషి చేయాలన్నారు. బాల్య వివాహాలు అరికట్టాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, సమాజంపై ఉందన్నారు. బాలల లైంగిక, ఇతర వేధింపులకు గురి కాకుండా చూడాలన్నారు. బాలల హక్కులపై సమాజంలో అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జగదీశ్వరా చారి, డీసీపీఓ కరుణశీల, ఎంఈఓ నీలకంఠం, ఏఎస్ఐ గాలయ్య, ఐసీడీఎస్ సూపర్ వైజర్ శ్రీదేవి, మాధవి, మంజుల, యువజన నాయకులు మచ్చేందర్,లింగం తదితరులు ఉన్నారు.

‘సేవా కార్యక్రమాలు విస్తరిస్తాం’


దుస్తులు అందిస్తున్న శివకుమార్‌గౌడ్

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేట మాజీ సర్పంచ్, దివంగత ప్రసాద్‌గౌడ్ ఆశయ సాధనకు కృషి చేస్తుండడంతో పాటు ఆయన పేరుపై ఏర్పాటు చేసిన ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు విస్తరిస్తామని హై కోర్టు న్యాయవాది జిన్నారం పెద్దగొని శివకుమార్‌గౌడ్ అన్నారు. ప్రసాద్‌గౌడ్ 19 వర్ధంతి సందర్భంగా శుక్రవారం గూడూర్ గ్రామంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం పేద ప్రజలకు దుస్తులు, ప్రాథమిక పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల వసతిగృహం విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రస్ట్ ద్వారా పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమణగౌడ్, సర్పంచ్ స్వరాజ్యలక్ష్మీ మాట్లాడుతూ.. విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ వసతిగృహం ప్రిన్సిపాల్ మంజుల, సూర్యకుమార్‌గౌడ్, వెంకటేశ్‌గౌడ్, సత్యనారాయణగౌడ్, మురళి, నగేశ్, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యం పెట్టుకొని చదవాలి


విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను బహూకరిస్తున్న ఎంఈఓ, సర్పంచ్

టేక్మాల్(మెదక్): విద్యార్థులు లక్ష్యం పెట్టుకొని చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎంఈఓ నీలకంఠం తెలిపారు. శుక్రవారం టేక్మాల్ మండలంలోని బొడ్మట్‌పల్లి ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. విద్యార్థులు వివిధ పాటలు పాడుతూ, ఉపన్యాసాలు ఇస్తూ, సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈఓ మాట్లాడుతూ... పదో తరగతి విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా వార్షిక పరీక్షలకు సంసిద్ధం కావాలని సూచించారు. పట్టుదలతో చదివి మంచి భవిష్యత్‌ను ఎంచుకోవాలని సూచించారు. గ్రామానికి చెందిన అవినాష్ పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను బహూకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పిచ్చయ్య, గ్రామ సర్పంచ్ స్వరూప దశరథ్‌గౌడ్, ఉపాధ్యాయులు రాజేశ్వర్‌రావు, శివశంకర్, ఇందిర, అర్చన, రాణి, రాధిక, గ్రామ పెద్దలు ఈశ్వరప్ప, రాజుగౌడ్, మండల ఎంఐఎస్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ‘కంటి వెలుగు’ప్రారంభం



కౌడిపల్లి(నర్సాపూర్): శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ రాజు


కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని కంచన్‌పల్లి, పీర్యతండాల్లో శుక్రవారం కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ఎంపీపీ రాజునాయక్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ శ్రీలక్ష్మి, సర్పంచ్‌లు లచ్చునాయక్, రజినీసుధాకర్, మాజీ సర్పంచ్ లక్ష్మణ్, నాయకులు అమర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని రత్నపూర్ గ్రామంలో శుక్రవారం కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ హరికృష్ణ ప్రారంభించారు. సర్పంచ్ సాలమ్మ, ఎంపీటీసీ వాణి, బీఆర్ఎస్ నాయకులు రాంమోహన్‌రెడ్డి, యదగిరి, వైద్యురాలు ప్రియాంక, వివిధ శాఖల సిబ్బంది ఉన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): కంటి వెలుగును ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలని ఇంటింటికీ తిరిగి ప్రచారం చేసిన సర్పంచ్ మహిపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రం మనోహరాబాద్‌లో కంటివెలుగు శిబిరం ఏర్పాటు కోసం సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. అనంతరం ఏఎన్ఎంలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి, కంటి వెలుగు పథకం గూర్చి వివరించి, గ్రామంలో ప్రారంభమయ్యే కంటి వెలుగును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం వినోద, కార్యదర్శి రూప, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు శోభరాజ్, దశరథ, భిక్షపతి, పీఏసీఎస్ డైరెక్టర్ జావేద్‌పాషా, కోఆప్షన్ సభ్యులు ఐలయ్యాయాదవ్, రవికుమార్, శంకర్, షరీఫ్, నవీన్‌శర్మ, పాండు, శ్రీనివాస్‌రెడ్డి, వైద్య సిబ్బంది, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ


రామాయంపేట(మెదక్): ఉపాధ్యాయులతో విద్యార్థులు


చేగుంట(తూప్రాన్): వల్లభాపూర్ ప్రాథమిక పాఠశాలలో..


వెల్దుర్తి(తూప్రాన్): రామంతాపూర్ తండాలో..


అల్లాదుర్గం(మెదక్): జెడ్పీ బాలుర పాఠశాలలో..

టేక్మాల్(మెదక్): మండలంలోని కుసంగి ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం గోవర్ధన్ రాథోడ్, మహేశ్, సుధారాణి, మల్లీశ్వరీ, శ్రీనివాస్, సమీర్‌అలీ, లక్ష్మీకాంత్, మల్లేశ్‌గౌడ్, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

అల్లాదుర్గం(మెదక్): మండల కేంద్రంలోని బాలుర పాఠశాలలో విద్యార్థులు స్వయం పాలన దినోత్సవం జరుపుకున్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని సదాశివపల్లి పాఠశాలలో స్వయంపరిపాలన దినోత్సవాన్ని ఉపాధ్యాయులు, విద్యార్థులు నిర్వహించారు.

వెల్దుర్తి(తూప్రాన్): మాసాయిపేట మండలం రామంతాపూర్‌తండా ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా సిబ్బందిని సన్మానించారు.

చేగుంట(తూప్రాన్): మండలంలోని పలు పాఠశాలల్లో శుక్రవారం స్వయంపరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. వల్లభాపూర్, కర్నాల్‌పల్లి గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల్లో పరిపాలన దినోత్సవం నిర్వహించారు.

రామాయంపేట(మెదక్): మండలంలోని ఝాన్సి లింగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు స్వయంపాలన దినోత్సవం జరుపుకున్నారు. కార్యక్రమంలో హెచ్ఎం వెంకటేశం, ఎస్ఎంసీ చైర్మన్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు నాగేశ్వర్‌రావు, సుదర్శన్, సుధారాణి, రమ్య, పాల్గొన్నారు.